
ప్రజాశక్తి
మంగళవారం 7 మే 2024
12 పేజీలు
తిరుపతి
చిత్తూరు





# రెండో రోజూ పోస్టల్ బ్యాలెట్



చిత్తూరులో ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్, సత్యవేడు**

తిరుపతి జిల్లాలో సోమవారం రెండో రోజూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ప్రశాంతంగా జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోనూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం హ్యూమానిటీస్ బ్లాక్ -1నందు, తిరుపతి ఎస్వీ క్యాంపస్ బ్యాలెట్ పాఠశాల బాలాజీ కాలనీలో ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షించారు. తాగునీరు, షేడ్, ఫ్యాన్, చైర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగులు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నికల కమిషన్ ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించగా.. రెండవ రోజైన సోమవారం అత్యవసర సేవలు అందించు పోలీసులు, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు మీడియా పర్సన్ లు, వీడియోగ్రాఫర్ లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. చిత్తూరు జిల్లా కలెక్టరెట్ నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం నందు ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియను సోమవారం చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్

2 లో

### మళ్లీ వస్తున్నారు..!

# ఆ ముగ్గురూ..!



- రేపు మోడీ, నేడు చంద్రబాబు, పవన్
- తిరుపతిలో రోడ్డుషో, పీలేరులో బహిరంగసభ

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

శ్రీవారి పాదాల సాక్షిగా సరిగ్గా పదేళ్ల క్రితం ఇదే ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ పార్టీలకు ఓటేయాలని ఆ ముగ్గురూ తిరుపతికి విచ్చేశారు. తారకరామ స్టేడియంలో లక్షలాది మంది పార్టీ శ్రేణుల మధ్య నవ్యాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం పూర్తి, ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు కడపకు ఉక్కు ఫ్యాక్టరీ, ఐదు లక్షల కోట్లను ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తామని 'శ్రీవారి' సాక్షిగా చెప్పారు. ముగ్గురూ ఒకే వేదికపై ప్రమాణం చేశారు. తీరా పదేళ్లయ్యింది. అధికారంలోకి మోడీ రెండుసార్లు వచ్చారు. చంద్రబాబు ఒకసారి నవ్యాంధ్రకు అధికారంలో ఉన్నారు. ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు. మళ్లీ ఓట్ల కోసం ప్రజల ముందుకు అబద్దాలు చెప్పేందుకు బుధవారం ప్రధాని నరేంద్రమోడీ, మంగళవారం టిడిపి, జనసేన అధినేతలు నారా చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు ప్రజల ముందుకు రానున్నారు. అన్నమయ్య జిల్లా పీలేరులో జరిగే రోడ్డుషోకు ప్రధాని మోడీ తిరుపతి రేణిగుంట విమానాశ్రయానికి బుధవారం రానున్నారు. అక్కడనుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పీలేరుకు వెళ్లి బహిరంగసభలో పాల్గొంటారు. ఒకరోజు ముందే మోడీకి స్వాగతం పలికేందుకు తిరుపతిలో రోడ్డు షో నిర్వహించి ఇక్కడే బస చేయనున్నారు నారా చంద్రబాబు, పవన్‌కల్యాణ్. మంగళవారం

2 లో

# చింతామోహన్‌ను గెలిపించండి

## యార్లపల్లి గోపి

**ప్రజాశక్తి -తిరుపతి టౌన్**

తిరుపతి లోక్ సభ ఇండియా ఫోరం అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ గెలుపుకై తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని సంజయ్ గాంధీ కాలనీ పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 450కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే ఈ సంక్షేమం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్ , తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.



చింతామోహన్‌ను గెలిపించాలని యార్లపల్లి గోపి ప్రచారం

# 'ఇంటి'వద్దే 'ఓటు'





1. చిత్తూరు పరిధిలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయోవృద్ధురాలు
2. నగరి నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధుడు

వార్తలు 3వ పేజీలో..

# స్పెషల్ పోలీస్ అబ్జర్వర్‌కు ఘన స్వాగతం



పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడుతున్న రిటైర్డ్ డిఐజి దీపక్ మిశ్రా

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రిటైర్డ్ డిజిపి దీపక్ మిశ్రాని రాష్ట్ర స్పెషల్ పోలీస్ అబ్సర్వర్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో చిత్తూరుకు విచ్చేసిన స్పెషల్ పోలీస్ అబ్సర్వర్‌ని చిత్తూరు పట్టణములోని ప్రభా గ్రాండ్ హోటల్ వద్ద జిల్లా ఎస్పీ మర్యాద పూర్వకంగా పూలగుచ్ఛంతో కలిశారు. అనంతరం చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్‌లో గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎన్నికల అబ్సర్వర్‌లు, జిల్లా కలెక్టర్, ఎస్పీతో పోలీస్ సబ్ డివిజన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా, మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించకుండా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు వద్ద క్షుణ్ణంగా తనిఖీలు

2 లో

(మొదటి పేజీ తరువాయి)

## రెండో రోజూ పోస్టల్ బ్యాలెట్

పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించుకునేందుకు వచ్చే వారికి అవసరమైన త్రాగునీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. త్వరగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ధవ పత్రాలను పరిశీలించి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా సహకరించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు.

**సత్యవేడులో పోటెత్తిన ఉద్యోగులు**

సత్యవేడు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు సంబంధించి ఇక 160 మంది ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది. మొత్తం 1366 ఓటర్లకు గాను తొలిరోజు 799 ఓట్లు పోలింగ్ అవగా, రెండవ రోజైన సోమవారం 407 ఓట్లు పోలయ్యాయి. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా, సునామీలా దూసుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు ఉద్యోగులు.

**మళ్లీ వస్తున్నారు..!**

## ఆ ముగ్గురూ..!

సాయంత్రం 4.30 గంటలకు లీలమహల్ సర్కిల్ నుంచి దేవేంద్రథియేటర్, పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా నాలుగు కాళ్ల మండపం వరకూ రోడ్డుషో ఉంటుంది. బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు.

పేరుకు మాత్రమే రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం. ఆ ప్రమాణాలతో తిరుపతి ఎయిర్‌పోర్టు నడవడం లేదు. తాము అధికారంలోకి వస్తే గల్ఫ్ దేశాలకూ ఇక్కడినుంచే నేరుగా వెళ్లొచ్చని ధాంబికాలు పలికారు. మన్నవరంను మరింత అభివృద్ధి చేసి ఉత్పత్తి పెంచుతామని మాటిచ్చారు. అది గుజరాత్‌కు తరలిపోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం సామాజిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాలని జిఎస్‌టి ప్రవేశపెట్టినప్పటి నుంచి ఉన్నతాధికారులు కోరారు. కేంద్రం సైతం న్యాయసమ్మతమేనని ఒప్పుకుంది. గత పదేళ్లుగా వేల కోట్ల రూపాయలను జిఎస్‌టి రూపంలో టిటిడి కడుతూనే ఉంది. రాయలసీమ అభివృద్ధికి ఏడాదికి 50 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చి తుంగలో తొక్కింది. కడప ఉక్కు ఊసే లేదు. చిత్తూరు జిల్లా ఎస్‌ఆర్‌పురంలో 750 ఎకరాలను ప్రభుత్వ ల్యాండ్ తీసుకుని ప్రహరీ గోడకు 15 కోట్లు ఖర్చు చేసి నిర్మించింది. మిలట్రీ ఆయుధాల తయారీ కేంద్రం ప్రహరీ గోడకే పరిమితమయ్యింది. తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతూ నంబర్ వన్ సిటీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికీ కేంద్రం నుంచి ఇచ్చిన నిధులు నామమాత్రమే. ట్రాఫిక్ రద్దీ దృష్టిలో ఉంచుకుని టిటిడి, తిరుపతి కార్పొరేషన్ భాగస్వామ్యంతో శ్రీనివాస సేథు నిర్మాణం జరుగుతుంటే బిజెపి అడ్డుపుల్ల వేసింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా శ్రీవారి నిధులు ఇవ్వొచ్చని కోర్టు మొట్టికాయ వేయడంతో సర్దుకుంది. అభివృద్ధి జరుగుతుంటే అడ్డుకోవడం, కేంద్రం ఇచ్చిన హామీలను విస్మరించడమే బిజెపి పదేళ్లపాటు చేసిన ఘనత. మళ్లీ మరొక్కసారి తన అబద్దాల చిట్ట విప్పేందుకు నరేంద్రమోడీ పీలేరుకు రానున్నారు. ఆయన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సాగిల పడనున్నారు.

## స్పెషల్ పోలీస్ అబ్జర్వర్‌కు ఘన స్వాగతం

నిర్వహించాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంటరీ పరిధిలో అన్ని పోలింగ్ బూత్ వివరాలను తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లకు కల్పించనున్న సౌకర్యాలను వివరిస్తూ వారిని అవగాహన పరచడానికి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. గతంలో కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపట్టామని ఇందులో భాగంగా సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కూడా నిర్వహించామని తెలిపారు. ఓటర్లు అక్రమ మద్యం లేదా నగదు పంపిణికి సంబందించిన ఫిర్యాదులకు ప్రత్యేక అధికారులను నియమించి వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు తెలిపామని తెలియజేశారు. జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి పనిచేస్తున్నామని క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అక్రమ రవాణాను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు, నైట్‌బీట్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి, ప్రజలు వారి ఓటు హక్కు ను స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకునేలాగా భరోసాను కల్పిస్తున్నామన్నారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు సిబ్బంది, కేంద్ర బలాగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ల గురించి వివరించారు. గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకోని మరింత పకడ్బందిగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈసమావేశంలో జనరల్ అబ్జర్వర్ లు శాదిక్ ఆలం, కైలాష్ వాంఖడే, చిత్తూరు పార్లమెంట్ వ్యయ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ, శ్రీనివాస్ కన్న, రోహన్ ఠాకూర్, జిల్లాలోని సబ్ డివిజన్ డీఎస్పీలు, ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి, రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఉలసయ్య, ఆర్‌ఐ భాస్కర్ పాల్గొన్నారు.

**FORMAT C-1**

**(For candidate to publish in Newspapers,TV)**

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **I.RIYAZ BASHA, Son of C.S. IMAM ALI LALU GARDEN, CHITTOOR**

Name of Political Party: **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **172 - CHITTOOR CONSTITUENCY**

I, **RIYAZ BASHA,** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of the Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 244/2013 of Chittoor I Town P.S. C.C.No.163 of 2016 | Not applicable | U/s 379 IPC Sec.20 and 29(c) (b) of A.P. Forest Act 1967 and Section 3&4 of read sander wood and read sander transit rules 1970 |
| 2. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 121/2014 of Chittoor I Town P.S. | Not applicable | U/s 379, 109 IPC, Sec32, 29 of A.P. Forest Sec.29 wild life protection Act etc., |
| 3. | Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 137/2014 of G.D. Nellore P.S RSS.SC 497/2022 | Not applicable | U/s 307,353,379,411IPC Sec.32,29 of A.P. Forest Act and Read sanders wood transit rules 1969, section 29 of wild life protection act 1972, Sec.55(2), 58 of Biological diversity act 2002 |
| 4. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 24/2015 of G.D. Nellore P.S | Not applicable | U/s 447,379,307,353,120 (b),& 109 IPC, R/W 34 IPC, Sec.9 &32 of Sandalr wood and red sander transit rules, Sec.58 of Biodiversity Act, Sec.24 (b) & 25 (1) of I.A Act 1989 |
| 5. | IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 31/2014 of Kanipakam P.S PRC.No.56/ 2015 | Not applicable | U/S 353,307,109,379 IPC R/W 34 IPC and Sec.20 (I) & III, IV, X of A.P. sandal wood and red sandal wood transit rules 1989 Sec.30 of Indian Arms Act.1959. |
| 6. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered) | Cr.NO. 170/2014 of Nagari UPS | Not applicable | U/S 307,353,379,411 IPC, Sec.32 & 29 of A.P. Forest Act 1967, Rule 3 of A.P. Sandal Wood and red sander wood transits rule, 1969, Sec.29 of Wild Life Act 1972 Sec.55(2) and 58 of Biodiversity Act.2002 |

# జిల్లాలో ప్రశాంతంగా హోం ఓటింగ్

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్**



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో సోమవారం సజావుగా సాగింది. జిల్లావ్యాప్తంగా 566 మంది హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. రామకుప్పం మండలం చెల్దిగానిపల్లిలో వికలాంగురాలు, నగరి అర్బన్ పరిధిలో వయోవద్ధురాలకు, చిత్తూరు అర్బన్ పరిధిలో వయో వద్ధుల దంపతులు ఇంటి వద్దకు వెళ్లి రెవెన్యూ అధికారులు ఓటు సేకరించారు. జిల్లాలో ఈనెల 7 తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ తెలిపారు.

**హోమ్ ఓటింగ్ వినియోగించుకున్న 80 మంది ఓటర్లు**

నగరి నియోజకవర్గంలో 80మంది ఓటర్లు సోమవారం హోం ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకొని ఓటు వేశారు. నగరి అసెంబ్లీ నియోజకవర్గంలో వడమాలపేటలో 10 మంది, పుత్తూరు మండలంలో 7, విజయపురం మండలంలో 8, పుత్తూరు మున్సిపాలిటిలో 20, నగరి రూరల్‌లో 9, నగరి మునిసిపాలిటిలో 27 మంది, నియోజకవర్గంలో వయోవద్ధులు 48 మంది, వికళాంగులు 45 మంది హోం ఓటింగ్ పద్ధతికి ధరఖాస్తు చేసుకున్నారు. సోమవారం 7 పోలింగ్ బందాల ద్వారా ఎన్నికల అధికారి కె.వెంకటరెడ్డి హోం ఓటింగ్‌ను పూర్తి చేశారు. 93 మందికి గాను 80మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఈవీఎంల నిర్వహణ జాగ్రత్తగా చేపట్టాలి

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఈవియంల కమిషనింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, నామినేషన్లు వేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో 25 చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి (చిత్తూరు అసెంబ్లీ సెగ్మెంట్) ఈవియంల కమిషనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటన్నింగ్ అధికారి మాట్లాడుతూ (చిత్తూరు పార్లమెంట్ (చిత్తూరు అసెంబ్లీ సెగ్మెంట్) నియోజకవర్గం పరిధిలో 226 పోలింగ్ కేంద్రాలలో ఈనెల 13న పోలింగ్ రోజు ఉపయోగించే ఈవీఎం మిషన్లకు సంబంధించి బ్యాలెట్ యూనిట్‌లో గుర్తులతో కలిగిన బ్యాలెట్ పేపర్‌ను, వివి ఫ్యాట్‌లో అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు, అమర్చడం, కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల సంఖ్యను ఎలాంటి చిన్న తప్పులు జరగకుండా సెట్ చేయాలని తెలిపారు. ఒక రౌండ్‌కు 33 టేబుల్స్ చొప్పున మొత్తం 9రౌండ్లలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించి ఈవియంల కమిషనింగ్ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్, కంట్రోల్ యూనిట్ నందు అభ్యర్థులు సంఖ్యను, వివి ప్యాట్ల అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు అమర్చిన తర్వాత అడ్రస్ ట్యాగ్, సీలు చేయడం జరిగింది, ఇంకా కమిషనింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓఓలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, చిత్తూరు గుడిపాల, తహశీల్దార్ల శ్రీనివాసులు రెడ్డి, విజయ లక్ష్మి, సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు, నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అనుమతి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1 మే 2024 లోపు ఫారమ్-12ను సమర్పించ లేకపోయినట్లైతే, ఏఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫారం 12 సమర్పించేందుకు ఆ నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అనుమతించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సదరు డ్యూటీ ఆర్డర్ ప్రతిని పరిశీలించి, సదరు వ్యక్తి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోకుంటే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అనుమతించాలని పేర్కొన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇది వరకే ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు. ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్లో ఓటు హక్కు అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అన్నారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరి ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

| | | | | |
|---|---|---|---|---|
| | | | | Sec.27 of the Arms Act 2002 R/W 34 IPC |
| 7. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered) | Cr.NO. 93/2014 of Panjani P.S | Not applicable | U/S 307, 353,479,411 IPC & Sec.32 and 29 of A.P. Forest Act. 1967 |
| 8. | Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered) | Cr.NO. 135/2014 of Puthalapattu P.S RSS.SC No.24/2023 | Not applicable | U/S 307, 307,353,109 IPC & Sec.29,32 of A.P. Forest Act. 1967 R/W Rule 3 of Sandal Wood and Red Sanders Wood transit Rules 1969, Sec.29 wild lift (protection) Act.1972, Sec.55(2) of biodiversity Act.2002 and Sec.379 IPC & sec.27 of Arms Act. |
| 9. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered) | Cr.NO. 63/2014 of Rompicherla P.S | Not applicable | U/r 29,32 of A.P. forest Act.1967, rule 3 of A.P. Sandal Wood and red sanders Transit ruls 1969, Sec.29 of wild life (protection) Act.1972 Sec.55(2) of Biological diversity act 2002, sec.30 of Indian Arms act and Sec.353, 307, 379 and 109 IPC |
| 10. | Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smugging Tirupati (Not yet renumbered) | Cr.NO. 65/2014 of Rompicherla P.S | Not applicable | U/s 307,353,379, 411 IPC & Sec.29,32 of A.P. Forest act 1967 R/W rule 3 of sandal wood and red sanders wood transit rules - 1969 |
| 11. | Hon'ble JFMC Court Vayalapdu | Cr.No.76/2014 ofVayalapadu P.S | Not applicable | U/s. 307,353,109 IPC & Sec.29, 32 of A.P. Forest Act.1967 R/w Rule 3 of Sandal Wood and Red Sanders Wood Transit Rule 1969, Sec.29 wild lift (protection) Act.1972 Sec.22(2) of Biodiversity act.2002 and Se.379 IPC & Sec.27 of Arms Act. |
| 12. | Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati | Cr.No.73/2014 of Bakarapeta P.S RSS.No.1242/ 2023 | Not applicable | U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969 |
| 13. | Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati | Cr.No.113/ 2014 of Sathyavedu P.S RSS.No.55/ 2023 | Not applicable | U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969 |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court &date(s)of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- RIYAZ BASHA,**
172 - CHITTOOR CONSTITUENCY

## సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా సుమన్


మేనేజర్ సుమన్

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** గంగాధర నెల్లూరు మండలంలోని తూగుండ్రంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు గత మేనేజర్ కృపానందం బదిలీపై గంగవరం మండలంకి వెళ్లారు. సోమవారం సత్యవేడు సప్తగిరి గ్రామీణ బ్యాంకు నుంచి బదిలీపై తూగుండ్రం సప్తగిరి గ్రామీణ బ్యాంకులో సుమన్ మేనేజర్‌గా సుమన్ బాధ్యతలు చేపట్టారు. బ్యాంకు సిబ్బంది పరిచయం చేసుకున్నారు.

## స్వతంత్ర అభ్యర్థి ప్రచార జోరు



**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** చిత్తూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రియాజ్ బాషా (దాడి మున్న) సోమవారం స్థానిక అశోక్ పురం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు తెలిసిన వ్యక్తిగా తనను గెలిపిస్తే చిత్తూరులో తాగునీటి సమస్య పరిష్కరించడంతోపాటు, యూనివర్సిటీ ఏర్పాటు, జంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం నగర ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయించడం జరిగిందని గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మొదటి రోజు ప్రచారంలో పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుతోనే.. నియోజకవర్గ అభివృద్ధి

- మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు



**ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామపంచాయతీలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో బలగాల బాబు నాయుడు, మాధవరెడ్డి, బ్రహ్మానాయుడు, కేఎం రవి, చొక్కా మడుగు కుమార్, హేమాద్రి యాదవ్, నిరంజన్ రెడ్డి, మాధవ నాయుడు పాల్గొన్నారు.

## 'మీ ఓటు టిడిపికి గుణపాఠం కావాలి'

**ప్రజాశక్తి-పుంగనూరు:** మీ ఓటు టీడీపీకి 'గుణపాఠం కావాలని ముడ చైర్మన్ ఎన్.వెంకట్ రెడ్డి యాదవ్ ఉన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం పుంగనూరు మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెలుతు కరపత్రాలు అందించి చేసిన అభివృద్ధిని తెలుపుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లు అభ్యర్థించారు. పుంగనూరు నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలు ఎప్పుడు జరిగినటువంటి అభివృద్ధి ఈ పర్యాయం జరిగిందని వీటన్నింటినీ ఓటర్లు గమనించి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా మనమంతా ఐక్యమత్యంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే అభివృద్ధి చేసుకున్న వారమవుతాం అన్నారు.



# మంద కృష్ణ మాదిగపై దళితులు ఫైర్

- మాల మాదిగల మధ్య చిచ్చు పెడతావా..
- దళితులంతా వైసీపీ వైపే ఉన్నారు..
- వైసీపీ దళిత నేత రాజా



**ప్రజాశక్తి-పుంగనూరు:** మందకృష్ణ మాదిగ తెలంగాణ నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్లో మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నాడని మందకృష్ణ మాదిగపై దళిత సంఘాల నేతలు నిప్పులు చేరిగారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మందు కోసం మాదిగ కూటమికి మద్దతిస్తాను అంటూ.. ఆంధ్రాలో ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులంతా వైసీపీవైపే ఉన్నారన్నారు. బిజెపిలో పదవుల కోసం ఆరాటపడుతూ.. మోడీ తొత్తుల వ్యవహరిస్తున్న మందకృష్ణ.. మోడీ వద్ద మెప్పు పొందడానికి దళితుల ఆత్మగౌరాన్ని మంటగల్పుతున్నాడని ఆరోపించారు. దళితులంతా వైసీపీ అభివృద్ధిని సంక్షేమ ఫలాలను చూసి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. పుంగనూరులో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అభివృద్ధి 70సంవత్సరాల్లో ఏ నాయకుడు చేయలేదన్నారు. దళితుల పక్షపాతి పెద్దిరెడ్డి అన్న విషయాన్ని ఎవరు మర్చిపోవద్దు అన్నారు. శంకరప్ప మాట్లాడుతూ దళితుల మధ్య వేరు కుంపట్లు పెట్టి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కూటమికి మద్దతిచ్చి బిజెపి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణప్ప మాట్లాడుతూ దళితుల పక్షాన పోరాడే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క వైసీపీనే అన్నారు. మందకృష్ణ మాదిగ ఓటమికి మద్దతి ఇచ్చి ఆంధ్రాలో మాల మాదిగల మధ్య మంట పెడుతున్నారని అన్నారు. నువ్వు కూటమికి బిజెపికి మద్దతు ఇచ్చిన.. ఒరిగేది ఏమీ లేదని.. ఆంధ్ర రాష్ట్రంలో దళితులంతా వైసీపీ వైపే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజప్ప, వెంకటరమణ, శంకరప్ప పలు దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే..

- సైకిల్ గుర్తుకు ఓటేసి థామస్‌ను గెలిపించండి
- థామస్ సతీమణి శాంతి రెడ్డి


ఇంటింటి ప్రచారంలో శాంతిరెడ్డి

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా ఎన్నుకోవాలని, ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను థామస్ సతీమణి శాంతిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కార్వేటినగరం బిసి కాలనిలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, శాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు పూల వర్షంతో స్వాగతం పలికారు. మే 13న జరిగే ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి కూటమి అభ్యర్థులు అభ్యర్థులు విజయం సాధించడం జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి డాక్టర్ థామస్ను గెలిపించాలని కోరారు. అదేవిధంగా చిత్తూరు ఎంపీగా దగ్గుమల్ల ప్రసాద్ రావుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా సుపర్ సిక్స్ ప్రోగ్రాం గురంచి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్ రెడ్డి, జనార్ధన్ రాజు, నాగేశ్వర రాజు, రవియాదవ్, తిరుమలనాథ్, సందని, కుమారస్వామి, సతీష్, రాజశేఖర్, యుగంధర్, జ్యోతి, రాఘవ పాల్గొన్నారు.

# యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు

- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి



**ప్రజాశక్తి-వికోట:** మంచి నాయకత్వం కోసం యువత పనిచేస్తే రానున్న ఐదేళ్ల యువత భవిష్యత్తు కోసం మేమంతా కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన వీకోటలో సోమవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మసీదు వీదిలో ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలన్న మీ అందరి భవిష్యత్తు బాగు కోసం ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత యువతపైనే ఉందని పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు ఆలోచనలు కనుగొనంగా రాజధాని పనులు సాగి ఉంటె అక్కడే ఎంతో మంది యువతకు ఉపాధి లభించేదన్నారు. పరిశ్రమలు పెట్టుబడులకు పలమనేరు ప్రాంతం అనుకూలమైనదని రాబోవు కాలంలో పరిశ్రమలు తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామన్నారు. ముస్లిం మైనార్టీలను ఈ ప్రభుత్వం దగా చేసిందని గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీలకు రక్షణ మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు, టీడీపీ నేతలు వారికి ఘన స్వాగతం పలికారు.

# పల్లె ప్రగతికి కృషి చేస్తాం: కృపాలక్ష్మి



**ప్రజాశక్తి-కార్వేటినగరం:** తాము మళ్లీ అధికారంలోకి పల్లె ప్రగతికి మరింత కృషి చేస్తామని వైసీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని అన్నూరు పంచాయతీలోకి అల్లాగుంట, మిట్టదళితవాడలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ సుందర్రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ కుల, మత, రాజజీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఇంటికీ పెద్దకొడుకుగా నిలిచారని అందుకే గ్రామాల్లో జగన్నినాధం కొనసాగుతొందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆశిస్సులతో రాజకీయ అరంగేట్రం చేస్తున్నాని, తన తండ్రి నారాయణస్వామి అడుగు జాడల్లో నడుస్తూ ప్రతి నిత్యం ప్రజాసేవకే అంకితమవుతానని అన్నారు. ప్రజలందరూ పెద్ద మనస్సుతో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, ధనంజయవర్మ, లోకనాధరెడ్డి, ధనంజయ రెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి లడ్డు, శేఖర్, దయాళన్, సాము, రాజగంభీరం, ధన్రాజ్ పలువురు పాల్గొన్నారు.

### జగన్‌ని మరో సారి
## సీఎం చేసుకుందాం: కుమార్‌రాజా



**ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంగా గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మాజీ జెడ్పీ ఛైర్మన్ కుమార్ రాజా పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బంగారుపాళ్యం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కుమార్ రాజా మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైసీపీని రెండో దఫా గెలిపించుకోవాలని ఆగి ఉన్న సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగించి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా తీసుకుపోయేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు సర్దార్, కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ దత్తు రెడ్డి, సర్పంచి ఉమాదేవి, ఉపసర్పంచ్ కామరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు ప్రకాష్‌రెడ్డి సుబ్రహ్మణ్యం, రఘు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## 'పుంగనూరులో కాపుల మద్దతు వైసీపీకే'



**ప్రజాశక్తి-పుంగనూరు:** పుంగనూరు నియోజకవర్గంలో కాపులు సంపూర్ణ మద్దతు వైసిపికె నని కాపు సంఘం నేతలు ప్రకటించారు. పట్టణంలో కాపుల సమావేశాన్ని విశ్రాంత సైనికు ఉద్యోగి నాన బాల గణేష్ ఇంటిలో సోమవారం సమావేశం నిర్వహించారు. వైసిపి ప్రచార కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ కాపుల అభివృద్ధి కోసం తన వంతు ఎల్లప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాపులందరూ ఐక్యంగా రెండు ఓట్లును ఫ్యాను గుర్తుకు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాపు సంఘ సభ్యులందరూ వైసీపీకె ఓటు వేస్తామని మంత్రి ఎదుట ప్రతిజ్ఞ భూనారు. అనంతరం మంత్రి పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను వైసీపీ ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొండవీటి నాగభూషణం, ఎస్విటి బ్రదర్స్, కౌన్సిలర్ పూల త్యాగరాజు, కో-ఆప్షన్ సభ్యులు తుంగా మంజునాథ్, రాయల్ జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధికారంతోనే సంక్షేమం: ఎంపీపీ



**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** వైసీపీ ప్రభుత్వ అధికారంలో ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతా యని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు. సోమవారం మండలంలోని పాతపేట పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా వెంకటేగౌడ, ఎంపీగా రెడ్డెప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక సర్పంచ్ మమత రవిచంద్రన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు నారాయణ స్వామి, రూపా జయకుమార్, కేశవులు, ప్రభాకర్ రెడ్డి రవిచంద్ర గౌడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిక



**ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:** నగరి రూరల్ మండలం వేలావడికు చెందిన 30మంది ముస్లిం మైనారిటీ యువత నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి టీడీపీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

## వైసీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి: బియ్యపు



**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** వైసీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సోమవారం రెండు వేర్వేరు ఫంక్షన్ హాళ్లలో రజకులు, ఆటో కార్మికులతో సమావేశమయ్యారు. ముందుగా రజకలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రజకుల కష్టాలన్నిటినీ వైసిపి ప్రభుత్వం మళ్లీ ఏర్పడ్డాక తీర్చేస్తానని హామీ ఇచ్చారు. దోబీ ఘాట్లకు మరమ్మత్తులు చేయిస్తాననీ, శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో దివిటి పట్టే వృత్తిని కొనసాగిస్తామని, ఆలయం తరఫున దుస్తులు ఉతికే కాంట్రాక్ట్ ను రజకులకు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆటో కార్మికులకు జగన్ ప్రభుత్వం అండగా నిలబడిందని, రానున్న ఎన్నికల్లో జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు.

## రఘుపతికి నివాళి



**ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:** చౌడేపల్లి మండల వైసీపీ నాయకుడు రాష్ట్ర పాల ఏకిరిల కార్పొరేషన్ సభ్యుడి బావమరిది రఘుపతినాయుడు భౌతికకాయానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం నివాళలర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రఘుపతి నాయుడు మృతి పార్టీకి తీరని లోటని మంచి పేరున్న జననాయకుడు అజాత శత్రువు అని మంత్రి కొనియాడారు.

### టీడీపీ అధికారంలోకి వస్తే

## విద్యార్థులకు సాయం: వెంకటరమణారెడ్డి



ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండలంలోని బేలుపల్లి పంచాయతీ పరిధిలో ప్రచార కార్యక్రమంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు పలమనేర్ నియోజకవర్గం పరిశీలకులు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్‌కె వెంకటరమణారెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి రాధా కిషోర్ గౌడ్, మాజీ ఎంపీపీ డాక్టర్ కృష్ణవేణి జయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి వీరి ఆధ్వర్యంలో బేలుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం, వ్యవసాయ రైతుకు తోడ్పాటు, గిట్టుబాటు ధర అమల్లోకి వస్తాయని వెంకటరమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదురగాలులతో వర్షం

**- నేలపాలైన మామిడి కాయలు**

**ప్రజాశక్తి-పలమనేరు:** భారీగా వీసిన ఈదురుగాలులకు రైతు మామిడి తోటలో మామిడి కాలు నేలపాలైయ్యాయి. సోమవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కాగా మామిడితోటలో కాయలు రాలిపోయాయి. దీంతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసిపి అభ్యర్థులను గెలిపించండి : భారతి

**ప్రజాశక్తి - చక్రాయపేట**



పులివెందుల ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం జగన్ సతీమణ వైఎస్ భారతి ఓటర్లను కోరారు. మండలంలోని సురభి గ్రామం బాల తిమ్మయ్యగారి పల్లెలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామంలో ఘనస్వాగతం పలి కారు. వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, ఎంపిటిసి వేదమూర్తి, సురభి సింగల్ విండో అధ్యక్షుడు సురేష్‌కుమార్ రెడ్డి, ఆ గ్రామ సర్పంచు శ్రీనివాసులు, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ రామాంజనేయులు, బీగాల రమణయ్య, బీగాల నారాయణ, అంతల చెన్నకృష్ణ ఆధ్వ ర్యంలో వైఎస్ భారతి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చెప్పినదానికంటే ఎక్కువ చేశారని, ఇకమీదట కూడా మరింత చేస్తారని ఓటర్లకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజులరెడ్డి, మాజీ ఎంపిపి రుక్మాంగదరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, మండల సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి, యూత్ కన్వీనర్ రామాంజుల్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అధ్వానం.. గ్రామీణ రోడ్లు

## ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులు

**ప్రజాశక్తి - ముద్దనూరు**

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గుంతలు ఏర్పడి కంకర, రాళ్లు బయట పడి పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్లు పూర్తిగా పాడైపోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లబల్లె నుండి రాజుల గురు వాయపల్లె, ముద్దనూరు నుండి చెన్నారెడ్డిపల్లెకు, బొందలకుంట నుండి బడుగువారిపల్లె, తిమ్మాపురం నుండి రాజుల గురు వాయపల్లె, నొస్సం వారిపల్లెకు, ఉప్పలూరు నుండి మాదన్నగారిపల్లెకు వెళ్లే రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. గుంతలు ఏర్పడి కంకర రాళ్లు బయట పడి చాలా అధ్వానంగా ఉన్నాయి. బైకులు, ఆటోల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామాలకు ఆటో, వాహనాలు, బైకుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు, గ్రామ ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అయిదేళ్లల్లో ఒక్క గ్రామానికి కూడా కొత్తగా రోడ్లు ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. కనీసం రోడ్లు మరమ్మతులు కూడా చేయలేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గుంతల రోడ్లలో తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు.



కంకర, రాళ్లు తేలిన బడుగువారిపల్లెకు వెళ్లే దారి

# ట్రిపుల్‌ఐటిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాశక్తి - వేంపల్లె** ఆర్‌జెయుకెటి యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు ట్రిపుల్‌ఐటిలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నిమిత్తం సోమవారం అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. పదో తరగతి ఫలితాలు వచ్చినప్పటి నుంచి విద్యార్థులు ట్రిపుల్‌ఐటి నోటిఫికేషన్ విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. నోటిఫికేషన్ సకాలంలో అధికారులు విడుదల చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రిపుల్‌ఐటి కళాశాలలో దరఖాస్తు కోసం విద్యార్థులు గుర్తింపు పొందిన బోర్డు నుండి పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ట్రిపుల్‌ఐటిలో సీటు రావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుంది. సీట్లు కేటాయింపులో ఎపి విద్యార్థులకు 85 శాతం వాటా కల్పిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రిపుల్‌ఐటి విద్యార్థులకు రెండేళ్ల పియూసితోపాటు, నాలుగేళ్ల బీటెక్ ఇంటిగ్రేటెడ్ కోర్సును బోధిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడులో ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లున్నాయి. వీటిల్లో 4,400 సీట్లు ఉన్నా8యి. ఒక్కో ట్రిపుల్‌ఐటికి 1100 ప్రకారం సీట్లు ఉన్నాయి. వైఎస్ఆర్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సులు చదవాలనే ఆశయంతో ట్రిపుల్‌ఐటిలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది వీలైనంత తొందరగా ప్రవేశాల ప్రక్రియ ముగించి, జులై నాటికి తరగతులు ప్రారంభించాలని అధికారులు ప్రణాళిక రూపొం దిస్తున్నారు. ఒసి కోటా కింద విద్యార్థులకు నూజివీడు ట్రిపుల్‌ఐటిలో 599, ఇడుపులపాయలో 588, ఒంగోలులో 584, శ్రీకాకుళంలో 583 సీట్లు ఉన్నాయి. బిసి-ఏ కోటా కింద నూజివీడులో 594, ఇడుపులపాయలో 584, ఒంగోలులో 583, శ్రీకాకుళంలో 582 సీట్లు కేటాయించారు. బిసి-బి కోటా కింద నూజివీడులో 592, ఇడుపులపాయలో584, ఒంగోలులో 583, శ్రీకాకుళంలో 582 సీట్లు ఉన్నాయి. బిసి-సి కింద నూజివీడులో 586, ఇడుపులపాయలో 557, ఒంగోలులో 571, శ్రీకాకుళంలో 549 సీట్లు ఉన్నాయి. బిసి-డి కోటా కింద నూజివీడులో 590, ఇడుపులపాయలో 582, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 581 సీట్లు ఉండగా బిసి-ఇ కోటా కింద నూజివీడులో 588, ఇడుపులపాయలో 584, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 578 సీట్లు ఉన్నాయి. ఎస్‌సి కోటా కింద నూజివీడులో 584, ఇడుపులపాయలో 576, ఒంగోలులో 574, శ్రీకాకుళంలో 574 సీట్లు ఉన్నాయి. ఎస్‌టి కోటా కింద నూజి వీడులో 575, ఇడుపుల పాయలో 564, ఒంగో లులో 561, శ్రీకాకుళం లో 560 సీట్లు ఉన్నా యి.

ఇడబ్ల్యూఎస్ కోటా కింద నూజివీడులో 593, ఇడుపుల పాయలో 583, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 581 సీట్లను అ ది. కా ం ు ల ు కేటాయించారు.

### నలుగురు ముద్దాయిలకు

# యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో నలుగురు ముద్దాయిలకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ తిరుపతి పదోవ అదనపు జిల్లా జడ్జి సోమవారం తీర్పును విలువరించారు. తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పీ.కే. లేఅవుట్‌లో నివాసం ఉంటున్న ఎం.ధర్మయ్య(57) ఇంటిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి తన ముందే కొడుకు డి.నారాయణ(27)పై పాత కక్షల కారణంగా నలుగురు దుండగులు విచక్షణ రహితంగా దాడి చేసి, హత్య చేసినట్లు 2018నవంబర్ 26వ తేదీన తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తన కొడుకును కాపాడేందుకు తాను, తన పెద్ద కొడుకు మోహన్, ఇతర కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వాళ్లు దుండగుల భారీ నుంచి కాపాడేందుకు ప్రయత్నించినప్పుడు, ఆ దుండగులు తమపై కూడా దాడి చేసి బెదిరించి, కర్కషంగా తన కొడుకు అయిన డి.నారాయణను ఫస్ట్ ఫ్లోర్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్ వరకు విచక్షణ రహితంగా చేతులతో కొట్టి, కాళ్లతో తన్ని తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు సీఆర్ .నెంబర్ :348/2018 యు /ఎస్ 302, 450 ఐపీసీ ఆర్ / డబ్ల్యు 34ఐపీసీ కేసుగా నమోదు చేసి, తిరుపతికి చెందిన ముద్దాయిలు ఏ1. మురళి జై గణేష్ (25), ఏ2. మురళి సాయి కుమార్, ఏ3. పి.శ్రీకాంత్, కడప పట్టణానికి చెందిన ఒక ముద్దాయి ఏ4. జే.మల్లికార్జున అరెస్టు చేసి రిమాండ్ చేశారు. అనంతరం కోర్టులో విచారణకు వస్తూ సోమవారం తుది విచారణ పూర్తి అయ్యి, నేరం నిరూపణ అవ్వడంతో నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.500ల జరిమానాను విధిస్తూ, తిరుపతి 10వ అదనపు జిల్లా కోర్టు జడ్జి టి.రామచంద్రుడు సోమవారం తీర్పు ఇచ్చారు. ఇందులో భాగంగా అహర్నిశలు కృషిచేసిన దర్యాప్తు అధికారి చంద్రబాబు నాయుడు, ఈస్ట్ సీఐ మహేశ్వర రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోటేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్, తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సిస్టం సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ అభినందించి, అన్ని కేసులలో కూడా ఇలానే ముందుకు వెళ్లి బాధితులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు పనిచేయాలని సూచించారు.

## 12న కోదండ రామస్వామి ఆలయంలో పుష్పయాగం

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** తిరుపతి శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో 12వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నట్లు టీడీపీ ఓ ప్రకటనలో తెలిపింది. 11వ తేదీన సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ జరుగనుంది. 12న ఉదయం 10 నుంచి 11గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామి వారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.వెయ్యి చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 5 నుంచి 13వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
మంగళవారం 7 మే 2024









# రాజకీయాలకు వేదిక

**ప్రజాశక్తి-డక్కిలి:**

అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న సమయంలో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంటోంది. నలుగురు కలిస్తే చాలు ఎన్నికల ముచ్చట్లు పెడుతున్నారు. అభ్యర్థుల గెలుపు, ఓటములపై చర్చలు సాగుతున్నాయి. గతంలో రచ్చబండపై కూర్చొని కాలక్షేపం చేసేవాళ్లు.. ఊరు సంగతులు, వ్యవసాయం ఎట్ల ఉంది, పిల్లలు ఎక్కడ చదువుకుంటున్నారు, విదేశాల్లో ఉండే పిల్లలు ఎంత ఎంత సంపాదిస్తున్నారు.. ఆ గ్రామం నుండి పట్టణాల్లో స్థిరపడినవారు ఎలా స్థితి మంతులుగా స్థిరపడ్డారు.. పలానా వ్యక్తికి ఏ ఏ వ్యాపారాలు ఎంతెంత సంపాదించాడు.. తదితర ముచ్చట్లు పెట్టేవారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నామినేషన్ల ప్రక్రియ ముగిసి బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు తెలియడంతో కొద్ది రోజులుగా రచ్చబండల వద్ద రాజకీయ ముచ్చట్లు ఎక్కువయ్యాయి. పోటీలో ఉన్న అభ్యర్థులపై నలుగురు కలిసిన చోట ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. ఎవరు గెలుస్తారు, ఏ పార్టీ అధికారంలోకి వస్తది తదితర అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. రెండు జిల్లాలు.. ఆరు మండలాలు వెంకటగిరి నియోజకవర్గం రెండు జిల్లాలు.. ఆరు మండలాలతో కలిసి ఉండడం విశేషం. నియోజకవర్గంలో వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్ మండలం, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, కలువాయి మండలాలు ఉన్నాయి. ఇందులో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలు


డక్కిలి మండలంలో ఓ గ్రామంలో రచ్చబండ వద్ద రాజకీయాలు చర్చించుకుంటున్న దృశ్యం

తిరుపతి జిల్లాలో ఉండగా, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో ఆరు రోజులు ఎన్నికలు జరగనుండడంతో రచ్చబండలు, టీ హోటల్స్ వద్ద ఎన్నికల ముచ్చట్లు పెరిగాయి. పార్టీల మేనిఫెస్టోలపై చర్చిస్తున్నారు. ఏ పార్టీ ఎలాంటి సంక్షేమ పథకాలు ఇస్తోంది, వీళ్ల మాటలు నమ్మచ్చా అనే విషయంలో చర్చలు సాగుతున్నాయి.

ఉదయం, సాయంత్రం వేళ రచ్చబండలు, హోటల్స్ వద్ద మాటల తూటాలు పేలుతున్నాయి. కొద్ది సేపు తాము మద్దతు ఇచ్చే పార్టీల విషయంలో వాదులాట జరుగుతోంది.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: మురళిమోహన్



**ప్రజాశక్తి-పూతలపట్టు:** టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కూటమి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. సోమవారం పోలవరం, పంటపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టోలను గ్రామస్తులకు వివరించారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలకు అందిచనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పూతలపట్టులో టీడీపీని గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికి గ్రామంలోకి ఆహ్వానించారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అందరితో మమేకమవుతూ ప్రజాగళాన్ని నిర్వహించారు. స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించి మురళిమోహన్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే శ్మశానంకు స్థలం కేటాయించి శ్మశానం ఏర్పాటుతో పాటుగా, అర్హులైన వారికి ఫింఛన్, ఇళ్ళు మంజూరు చేస్తానని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూతలపట్టులో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దుర్మార్గపు పాలన నుండి ప్రజలకు విముక్తి కలగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, హిమగిరినాయుడు, బాబురావు, చంద్రమౌళి, ఆర్.లోకనాధ్ నాయుడు, వెంకటముని నాయుడు, పురుషోత్తం రెడ్డి, సురేంద్ర బాబు, పరంధామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాల పరంపర.!

- ఓట్ల కోసం నగదు పంపిణీకి అంతా 'సిద్ధం'
- అనుయాయుల ఆవాసాల్లో భారీగా డంప్.!
- పోస్టల్ బ్యాలెట్‌కు అత్యధికంగా రూ.5వేలు పంపిణీ.?
- మహిళా సంఘాలకు ప్యాకేజీ రెడీ
- ఆఖరి రెండురోజుల్లో డబ్బు పంపిణీకి ప్రయత్నాలు
- హోం ఓటర్లకోసం ప్రత్యేక ముడుపు


**ప్రజాశక్తి-తిరుపతి డెస్క్:**

ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆరోపణలున్న అధికారులను విధుల నుంచి పక్కనబెట్టింది. జిల్లా ఎన్నికల అధికారులు, పరిశీలకుల నేతృత్వంలో విస్తృతంగా సోదాలు, తనిఖీ చేపడుతునే ఉన్నారు. నగదు, వస్తువులు స్వాధీనం చేసుకుంటూనే ఉన్నారు. అయినా చేరాల్సిన సొమ్ము ఇప్పటి నేతలు నమ్మకస్తుల వద్దకు చేర్చేశారు. సభలు, సమావేశాలతో కులనేతలు, మహిళా సంఘాలను డబ్బుతో ప్రలోభపెట్టేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు అత్యధికంగా రూ.3వేలు నుంచి రూ.5వేల వరకు నగదు పంపిణీ చేసినట్లు సమాచారం. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగియడంతో ఇప్పుడు హోం ఓటింగ్ ఓటర్లపై నేతల దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు నగదు పంపిణీ చేస్తే ప్రయత్నాలు సాగుతున్నాయని టాక్. ఇదిలా ఉండగా మహిళా సంఘాల్లో 10నుంచి 12మంది సభ్యులు ఉంటారు. వారికి సంఘానికి రూ.15వేల చొప్పున అందించేందుకు అనుకూలస్తుల నుంచి ప్రయత్నాలు ఇప్పటికే సాగుతున్నట్లు తెలిసింది. ఆ మేరకు గ్రామాల్లో గ్రూపు సభ్యుల సమావేశంలో ఓటుకు నోటు ప్రతిపాదన నడుస్తున్నట్లు తెలియవచ్చింది. పోటా పోటీగా జరిగే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా నగదు పంపిణీకి పోటీపడుతున్నారని రూ.వెయ్యి నుంచి రూ.3వేల వరకూ ప్రతి ఓటరుకు నగదు అందేలా ఇప్పటికే కేడర్‌కు దిశానిర్దేశం చేశారని ఆ పార్టీ వర్గాల్లోంచి సమాచారం. పోలింగ్‌కు 6రోజులే గడువు ఉండడంతో 4 రోజుల్లో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ లోపే కుల సంఘాలు, మహిళా సంఘాలను ఆకర్షించేందుకు నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

**జెండా పట్టి వెంట తిరిగితే రూ.500**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా ప్రధాన పార్టీలు జనబలం చూపేందుకు తమ వెంట తిరిగితే రోజుకు రూ.500ల చొప్పున అందజేస్తున్నారట. క్వాటర్ మందు, బిరియాని, మజ్జిగ అదనం. ఇక పార్టీలో జంపింగ్‌ల విషయానికొస్తే కాలనీ పెద్దమనిషులు, యువతలో గ్యాంగ్ లీడర్, చోటా లీడర్లు ప్రమేయంతో తీసుకొచ్చి కండువాలు కప్పిస్తే వారికి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నారని స్థానికంగా టాక్. కుర్రకారు బైక్‌కి పెట్రోల్, రూ.500 చొప్పున రోజుకు ఇస్తుండగా ప్రచారం చేసిన రోజు సాయంత్రం ప్రత్యేకించి పార్టీ కూడా ఇస్తున్నట్లు తెలిసింది.

ఇకపోతే టెలికాలర్స్‌ని నియమించుకొన్న అభ్యర్థులు నియోజకవర్గంలోని ఓటర్లకు ఫోన్ చేయించి ఓట్లు అడుగుతున్నారు. మద్యం, విందులకు సంబంధించి ఇప్పటికే కేడర్‌కు నేతలు ప్రత్యేకంగా నగదును ఏర్పాటు చేసినట్లు సమాచారం.




## రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

- సంక్షేమానికి ఓటేద్దాం: గురజాల జగన్మోహన్



**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 45, 46, 47, 48, 49 డివిజన్లో పరిధిలోని పంటరంపల్లి పాంచాలిపురం, రాజుగుడి, ఓబనపల్లి కాలనీ, బొజ్జయ్య నాయుడు వీధి, దుర్గా కాలనీ, కోడిగుట్ట ప్రాంతాల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలతో బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇక్కట్లను గుర్తు చేశారు. జన రంజక పాలన రావాలంటే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలని ఆ దిశగా ప్రజలంతా ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. చిత్తూరు నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను నవీకరణ చేస్తామని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి నేతలు సీఎం విజయ, కంద, ఈశ్వర్, శ్రీ దుర్గ, ఉదయ్‌కుమార్, అభిమానులు పాల్గొన్నారు.

## మా ఫిర్యాదు వల్లే మాజీ డిఐజి అమ్మిరెడ్డిపై చర్యలు

**బిసివైపి అధినేత బోడే రామచంద్రయాదవ్**

**ప్రజాశక్తి-పుంగనూరు**

ఏపీలో మరో అధికారిపై బదిలీ వేటు పడింది. అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిని బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. విధుల నుండి వెంటనే రిలీవ్ అవ్వాలని ఆదేశించింది. ఈ విషయాన్నీ బిసివైపి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయనను ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ ఎలాంటి బాధ్యతలూ అప్పగించవద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది.

భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బొడె రామచంద్రయాదవ్ ఫిర్యాదు మేరకు ఈసీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డీఐజిపై ఈ నెల 3వ తేదీన రామచంద్రయాదవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుకూలంగా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి వ్యవహరిస్తున్నారని రామచంద్రయాదవ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**రామచంద్ర యాదవ్ ఫిర్యాదుతో స్పందించిన ఈసీ**

పుంగనూరు నియోజకవర్గం నుంచి బీసీ యువజన పార్టీ అభ్యర్థిగా పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. డీఐజి అమ్మిరెడ్డి సూచనల మేరకు పుంగనూరులో రామచంద్రయాదవ్‌పై, ఆ పార్టీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేశారనేది ప్రధాన ఆరోపణ.

జిల్లాలో ఏ నాయకుడిపై నమోదు కాని విధంగా రామచంద్ర యాదవ్‌పై కేసులు నమోదు చేశారు. అంతే కాకుండా ఎన్నికల ప్రచారంలో భాగంగా సదుం మండలానికి వెళ్లిన సమయంలో రామచంద్ర యాదవ్‌పై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డారు. వాహనాలను ధ్వంసం చేశారు.

**రామచంద్ర యాదవ్‌పై హత్యాయత్నం**

పెద్దిరెడ్డి వర్గీయులు రామచంద్రయాదవ్‌పై హత్యాయత్నంకు పాల్పడినప్పటికీ వారిపై పోలీసులు చర్యలు చేపట్టలేదు. పైగా రామచంద్రయాదవ్ పైనే నాన్ బెయిలబుల్ (307, 353 వంటి) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లపై రామచంద్ర యాదవ్ హైకోర్టును ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు పొందగా, వేరే వేరే సెక్షన్ల కింద మళ్లీ కేసులు నమోదు చేశారు.

నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా చేసి రామచంద్ర యాదవ్ ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకున్నారు. తమపైనే దాడులకు పాల్పడి, తమపైనే తప్పుడు కేసులు పెట్టారని రామచంద్ర యాదవ్ ఈసీకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఆధారాలను ఈసీకి పంపారు.

పోలీసులు నిందితులపై కఠినంగా వ్యవహరించకుండా బీసీవై పార్టీ నేతలపైనే తప్పుడు కేసులు నమోదు చేశారని రామచంద్రాయాదవ్ ప్రధాన ఆరోపణ. రామచంద్ర యాదవ్ ఫిర్యదుపై వెంటనే ఈసీ స్పందించింది. ఈసీ విచారణలో డీఐజీతో సహా పలువురు పోలీసులు అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించడం లేదని గుర్తించారు.

ఈ క్రమంలోనే డీఐజీ అమ్మిరెడ్డిపై బదిలీ వేటు పడిందని బీసీవైపీ పేర్కొంది. డీఐజీ అమ్మిరెడ్డిని ఈసీ బదిలీ చేయడం పట్ల బీసీ యువజన పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదుపై స్పందించి డీఐజీపై చర్యలు తీసుకున్నందుకు ఈసీకి రామచంద్రయాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాళహస్తి రాజకీయాలు..

# రెడ్ల హవాకు 'ఉన్నం' బ్రేకులు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:**


రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. గెలుస్తారు అనుకున్న వారు ఓడిపోవచ్చు. ఓడతారు అనుకున్న వాళ్లు గెలవచ్చు. ప్రచారం ఆర్భాటాలు చూసి గెలిచి పోయినట్లు పొంగి పోతుంటారు. సాదాసీదాగా ప్రచారం జరుగుతుంటే పేలవంగా ఉందని ఎగతాళి చేస్తుంటారు అయితే అటువంటి వారే విజయం సాధిస్తే..? 1978లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అదే జరిగింది. యువజన కాంగ్రెస్ నాయకుడిగా ఉండిన తొట్టంబేడు మండలం కొమ్మనగుంట గ్రామానికి చెందిన ఉన్నం సుబ్రమణ్యం నాయుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బొజ్జల గంగసుబ్బ రామిరెడ్డి ఆవు దూడ గుర్తుపైన, తాటిపర్తి చెంచురెడ్డి జనతా పార్టీ తరపున, శ్రీకాళహస్తి సమితి మాజీ అధ్యక్షుడు కన్నలి చిన్న రామిరెడ్డి ఇండిపెండెంట్గా పోటీ చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఉన్న సుబ్రమణ్యం నాయుడు ప్రచారం సాదాసీదాగా ఉండేది. ఆయనకు స్థానిక నాయకుల సహకారం కూడా అంతంత మాత్రమే. అయితే ఆయన అనూహ్యంగా 2వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జనతా పార్టీ అభ్యర్థి తాటిపర్తి చెంచురెడ్డికి 19వేలు, గంగసుబ్బ రామిరెడ్డికి 14వేలు, కన్నలి చిన్న రాంరెడ్డికి పదివేల ఓట్లు వచ్చాయి. గంగ సుబ్బరామిరెడ్డి లేదా చెంచు రెడ్డి గెలుస్తారని పందాలు కూడా వేసుకున్నారు. అనూహ్యంగా సుబ్రమణ్యం నాయుడు గెలపొందారు. అదే ఏడాది నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, వెంకయ్య నాయుడు మొదటిసారి ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో అడుగు పెట్టడం జరిగింది. అంజయ్య మంత్రివర్గంలో చంద్రబాబు నాయుడుకు మంత్రి పదవి రావడానికి సుబ్రమణ్యం నాయుడు కూడా సిఫార్సు చేశారు. అంతేకాకుండా ఆయనకు భువనేశ్వరితో వివాహం జరిపించడానికి ఎన్.టి.రామారావు తో కూడా చర్చించినట్లు ప్రచారంలో ఉంది.



## 13న ప్రజాస్వామ్య పండుగకు రండి

- అందరూ ఓటు వేయాలంటూ ఆహ్వాన పత్రిక
- సోషల్ మీడియాలో వైరల్

**ప్రజాశక్తి-డక్కిలి:** ఓటు వేయడానికి రావాలంటూ ప్రజాస్వామ్య పండుగ పేరిట ముద్రించిన ఓ ఆహ్వాన పత్రిక రెండు రోజులుగా వెంకటగిరి ప్రాంత సోషల్ మీడియాలో గ్రూపుల్లో వైరల్ అవుతోంది. ఈ నెల 13న జరిగే ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా అందులో పేర్కొన్నారు. ఓటర్లందరూ కుటుంబసభ్యులతో కలిసి తప్పనిసరిగా ఓటు వేసేందుకు తరలిరావాలని కోరారు. పోలింగ్ వేళలను వేడుక సమయం, పోలింగ్ స్టేషను వేదికగా, ఐదేళ్ల ప్రజాస్వామ్య ఫలాలను విందుగా సూచించారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకే ఆహ్వాన పత్రిక రూపొందించినట్లు చివరలో పేర్కొన్నారు.


INVITATION

FESTIVAL OF DEMOCRACY
GENERAL (PARLIAMENT) ELECTION - 2024

All ARE CORDIALLY INVITED WITH ELIGIBLE VOTERS IN YOUR FAMILY

VOTING DAY & DATE
Monday May 13, 2024
Time : 7 AM - 5 PM

VENUE
Your Polling Station

DINNER
All the fruits of vibrant democracy through out 5 years

Please accompanied with any one of your Photo ID Card permitted by ECI

Prepared in interest of public awareness

ప్రజాస్వామ్య పండుగకు రావాలంటూ ముద్రించిన ఆహ్వాన పత్రిక

## ఆర్‌సి పురం వైసీపీ కీలక నేతలు టీడీపీలోకి జంప్

- పులివర్తి నాని సమక్షంలో చేరిక

**ప్రజాశక్తి-రామచంద్రపురం:**


రామచంద్రాపురం మండలానికి చెందిన వైసీపీ కీలక నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీ డివిజనల్ ఇన్‌ఛార్జ్ పాలపర్తి బాబు యాదవ్, కమ్మ కండ్రిగ సర్పంచ్ కావ్యతో పాటు కుటుంబ సభ్యులు కాకర్ల లంబోధర నాయుడు, కాకర్ల వేణుగోపాల్ నాయుడు, జయరాం నాయుడు, మేఘనాథ నాయుడు, సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆయనకు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరో ఏడు రోజుల్లో ఎన్నికలు ఉండగా తనపై నమ్మకంతో పార్టీలో వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**కుప్పం బాదురు, పివీ పురంలలో..**

మండలంలోని కుప్పం బాదురు, పివీ పురంలలో


టీడీపీలో చేరుతున్న నాయకులు

వైసీపీ నేతలు మాజీ సర్పంచ్ బి.ధనంజయులు, వెంకటేష్, సుధాకర్, కృష్ణరెడ్డి, సురేష్, సుబ్రమణ్యం, చంద్రయ్య, సుబ్రమణ్యం, యువరత్న, రాము, అశోక్ రెడ్డి, రఘునాథ రెడ్డి, రాందాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, దొరస్వామి రెడ్డిలు సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.తిరుమలరెడ్డి, సి.జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, వి.గణపతి నాయుడు, డాలర్స్ దివాకర్ రెడ్డి, కే.నరసింహారెడ్డి, కె.ముద్దు కృష్ణారెడ్డి, గంటాల జీవరత్నం, కే.గిరిధర్ రెడ్డి, ఢిల్లీనాథ్ రెడ్డి వాసుయాదవ్, హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

## కృత్రిమ చేతుల పంపిణీకి పేర్లు నమోదు చేసుకోవాలి

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరిలో ఈ నెల19వతేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న ఉచిత కృత్రిమ చేతులు పంపిణీ కార్యక్రమానికి పేర్లు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. హెల్ప్ లైన్ నంబర్ 7207403150 నంబర్‌కి ఫోన్ చేసి మీ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రత్యేక ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**ప్రజాశక్తి-తిరుపతి డెస్క్:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే దళితుల సమస్యలకు విముక్తి మార్గమని అంబేద్కర్ భవన కార్యదర్శి గణేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన వ్యవస్థాపకులు ఎద్దుల సుబ్రహ్మణ్యం మూడో వర్ధంతి సోమవారం అంబేద్కర్ భవన సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల మండలంలో అంబేద్కర్ భవన్ స్థాపనకు భవన వ్యవస్థాపకులు, భవన మాజీ అధ్యక్షులు ఎద్దుల సుబ్రహ్మణ్యం ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన కృషి కారణంగా మండలంలో అంబేద్కర్ భవన్ అభివృద్ధి చెంది పేదలకు, దళితులకు సహాయంగా మారిందన్నారు. పాకాల నడిబొడ్డున దళితులకు నీడ కల్పించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. జిల్లాలోని అనేక దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి ఎద్దుల సుబ్రహ్మణ్యం అన్నారు. అనంతరం భవన సభ్యులు ఎద్దుల సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన సభ్యులు పాల్గొన్నారు.


గూడూరు లో

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని అనేక గ్రామాల నుండి ప్రజలు టిడిపిలో చేరుతున్నారని అందరూ కలిసికట్టుగా ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని గూడూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ కోరారు. స్థానిక అశోక్ నగర్‌లోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ నివాసం వద్ద చిల్లకూరు మండలం కలవ కొండ గ్రామానికి చెందిన 200 కుటుం బాలు కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన యువకులు టిడిపిలో చేరారు. వారికి ఆయన ఆ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో అనేక గ్రామాల ప్రజల స్వచ్ఛందంగా వచ్చి టిడిపిలో చేరు తున్నారన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని తెలిపారు. అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వరప్రసాద్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, మురళి ప్రసాద్, బాబు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న గాలి భాను ప్రకాష్

**పుత్తూరు టౌన్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాల్టీ గేటు, పుత్తూరు ఇంటింటికి తిరిగి టిడిపి నగరి నియోజకవర్గ అభ్యర్థి గాలి భాను ప్రకాష్, ఏలుమలై అమ్ములు, డిజి ధనపాల్, డి ఎస్ గణేష్, ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించే ఎన్నికల్లో చంద్రబాబును సిఎంగా, గాలి భాను ప్రకాష్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ ధనపాల్, అశోక్ రాధా, ముస్లిం నాయకులు హమీద్ బాష, బాబురావు గౌడ, మోహన, నాగరత్నం, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టించడానికే 16 మందితో నామినేషన్లు

### టిడిపి పట్టణ అధ్యక్షులు శంకర్ నారాయణ

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజు తిరుపతి నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించడానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి ఆయన సన్నిహితులు 16 మందితో నామినేషన్లు వేయించారని టిడిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ 16 మంది అభినయ రెడ్డి చుట్టూ ఉండేవారని, అలాంటిది అభినయ రెడ్డి అభ్యర్థి అయితే వీరందరూ ఎందుకు నామినేషన్లు వేస్తారో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని కోరారు. కుట్ర పూరితమైన ఆలోచనతో మే 13వ తేదీ అల్లర్లు సృష్టించి భయాందోళన వాతావరణం కల్పించడానికి వేసిన ఎత్తుగడ ఈ నామినేషన్లు అన్నారు. తిరుపతి నియోజకవర్గానికి సార్వత్రిక ఎన్నికల్లో 46 మంది అభ్యర్థులు బరిలో నిలబడ్డారని, 46 మందికి ఏజెంట్లను ఎన్నికల అధికారులు ఎలా పోలింగ్ బూత్ లలో కూర్చోబెట్టాలో చర్జనభర్జన పడాల్సిన పరిస్థితులు సృష్టించారన్నారు. చైతన్య యాదవ్, బండ్ల సాయి ప్రసన్నకుమార్, గుర్రాల బాలకృష్ణ ఇలా అభినయ రెడ్డి చుట్టూ ఉండే వీరు కచ్చితంగా పోలింగ్ రోజున బూత్‌ల వద్ద సంచరిస్తూ పోలింగ్ సరళిని గమనిస్తున్నామనే నెపంతో గొడవలు చేయనున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేసేలా భూమన అభినయ రెడ్డి నడుచుకుంటున్నారని, స్వతంత్రుల మాటున తన అనుచర వర్గాన్ని నిలబెట్టి ఓటింగ్ సరళిని దెబ్బతీసే కుట్రలు జరుగుతాయన్నారు. ఓటర్లను అయోమయం చేయడానికి ఈ కుట్ర నామినేషన్ల ప్రణాళిక అన్నారు. ప్రజలు విజ్ఞులుగా ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తిరుపతి పట్టణ టిడిపి అధ్యక్షులు శంకర్‌నారాయణ

# బిసిల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

### - రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** బిసిలకు న్యాయం జగన్‌తోనే సాధ్యమని, త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో బిసిలందరూ వైసిపిని గెలిపించాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కోరారు. గూడూరు పట్టణంలోని సాయినగర్‌లో ఏర్పాటై న పివిఆర్ కల్యాణ మండపంలో సోమవారం 'జయహో బిసిల ఆత్మీయ సమావేశం' సోమవారం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నియోజక వర్గం నుండి విరివిగా బీసీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సదస్సుకు హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంపి అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, బిసి సంఘం నేత ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు. వారికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి బీద మస్తాన్ రావు మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేసిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న ప్రభుత్వంలో 11 మంది బీసీలకు పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం లోనూ బీసీలకు న్యాయం జరగలేదని, వైసిపి హయాంలోనే న్యాయం చేశారని తెలిపారు. టిడిపి బిసిలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపిగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, జెసిఎస్ నియోజక వర్గ కన్వీనర్ చేవూరి విజయమోహన్ రెడ్డి, నాయకులు నాశిన నాగులు, బాలిబోయిన రమేష్, మండ్ల సురేష్ బాబు, సురేష్ రెడ్డి, రాజేష్, కోదండరామయ్య, షంషీర్, సాయి, మగ్దూం మొహిద్దీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజ్యాసభ సభ్యులు బీద మస్తాన్‌రావు

# పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలి

**ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ:** బుచ్చినాయుడు కండ్రిగ మండల పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బందికి నెలల తరబడి పేరుకుపోయిన వేతన బకాయిలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి త్వరగా చెల్లించాలని బిఎన్‌కండ్రిగ ఎంపీడీవో ప్రతాప్ రెడ్డికి సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తన ఖాతాలకు మళ్లించుకోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిధులు అందుబాటులో వున్న పంచాయతీల్లో కొంతమేర వేతన బకాయిలు చెల్లించినప్పటికీ అత్యధిక పంచాయతీల్లో ఆరు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకం కింద గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న 'క్లాప్ మిత్ర'ల పరిస్థితి దయనీయంగా మారిందిన్నారు. మూడేళ్ల నుంచి నెలకు రూ.6 వేల వేతనంతో పని చేస్తున్నారని అయినా వీరికి ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించక పోవడంతో కష్టతరమవుతోందన్నారు. ఇచ్చే అరకొర వేతనాలు సైతం నెలల తరబడి అందక పోవడంతో కుటుంబ పోషణ కష్టంగా వుంటోందని క్లాప్ మిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతన బకాయిల చెల్లింపు కోసం ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదని జిల్లాలో కొన్ని మండలాల్లో నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో క్లాప్ మిత్రలు పారిశుధ్య పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. కొందరు కార్మికులు ఇప్పటికే ప్రత్యామ్నాయ పనులను వెతుక్కున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సిద్ధయ్య , కృష్ణయ్య, మునెయ్య, కాటయ్య, ఆదెయ్య, సిద్ధయ్య, వెంకటయ్య, గంగయ్య , గురవయ్య, కొండయ్య .రమణయ్య పాల్గొన్నారు.

# అంతమంది సలహాదారులు ప్రధానికీ లేరు..

- కూటమిదే అధికారం
- పులివెందులలో ఈసారి రెడ్డి కష్టమే
- జనసేన నాయకులు, సినీనటులు పృథ్విరాజ్

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్నంత మంది సలహాదారులు ప్రధానికీ లేరని, రాష్ట్రంలో అణిచివేత ధోరణితో పరిపాలన సాగించిన జగన్ సర్కార్ మే13తో అంతం అవుతుందని, 136 అసెంబ్లీ స్థానాలు, 21 పార్లమెంటు స్థానాలతో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని జనసేన నాయ కులు, ప్రముఖ సినీనటుడు పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారాలకు వెళు తున్నానని ఎక్కడ చూసినా రోడ్లు దీనస్థితిలో ఉంటూ ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం తాము గుర్తించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయనడం అవాస్తవమైన ప్రచారమన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు దుర్భర పరిస్థితుల్లో కొన్ని ప్రాంతాలను గుర్తించామన్నారు. జగనన్న కాలనీలు దెయ్యాల కొంపలుగా మారిపోయాయని స్థానికులే చెబుతున్నారన్నారు. పులివెందులలో యువత ఈసారి మా రెడ్డి కష్టమే అని వారే అంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వలన ఎదుర్కొన్న సమస్యలను కూటమి అభ్యర్థులకు చెప్పారని, ఎన్నడు ఇటువంటి నియంత పాలనను చూడలేదని ప్రజలే అంటున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సాయి ధరంతేజ్ పై వైసిపి మూకలు బీరు బాటిల్ ను విసి రారని, ఇలాంటి సంస్కృతి రాష్ట్రంలో మే13 తర్వాత కనబడ దన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు, సినీ నటుడు పృథ్వీరాజ్

# గ్రామీణాభివృద్ధి టిడిపి తోనే సాధ్యం: నెలవల విజయశ్రీ

**ప్రజాశక్తి - ఓజిలి :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. మండల పరిధిలోని అత్తివరం, వజ్జావారిపాళెం, కుం దాం, రావిపాడు, అర్మేనిపాడు గ్రామాల్లోని గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, కనుమూరు గోపాల్ రెడ్డి, కాటూరు ఫణీంద్ర రెడ్డి , కొండూరు ఈశ్వర్ రాజు , శేఖర్ రెడ్డి , కొండూరు సుబ్బారెడ్డి, సర్పంచి కొండూరు రమాదేవి ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ , మాజీ మంత్రి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాం లోనే రాష్ట్ర అభివృద్ధి సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు , ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ , ఉపాధ్య క్షులు దువ్వూరు శ్రీనివాసన్ రెడ్డి , ఎద్దుల ధనంజయ రెడ్డి , టిడిపి నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య , చెంచు కృష్ణయ్య , ఉయ్యాల ప్రవీణ్ కుమార్, కంకణాల వరప్రసాద్ నాయుడు, ఎల్లు గురు మూర్తి , ఎల్ల సుధాకర్ , మన్మధరావు , నల్లమాక కమలాకర్ , సురేష్ రాజు , బెల్లంకొండ వెంకటేశ్వర్లు , చేజర్ల మస్తాన్, తదితర నాయకులు పా ల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నెలవల విజశ్రీ



టిడిపిలో చేరిన గంగమ్మ గుడి మాజీ ఛైర్మన్ చింతా భరణియాదవ్

## గంగమ్మ గుడి మాజీ ఛైర్మన్ టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** గంగమ్మ గుడి మాజీ ఛైర్మన్, 27వ డివిజన్ వైసిపి అధ్యక్షుడు చింతా భరణి యాదవ్ సోమవారం టిడిపిలో చేరారు. భరణి యాదవ్ తో పాటు ఆయన అనుచరులు మూడు వందల మంది టిడిపి లో చేరారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ భరణి యాదవ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఎన్డీఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భరణి యాదవ్ అనుచరులకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిల్డర్ కొమ్ము చెంచయ్య యాదవ్ కు మబ్బు దేవనారాయణ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.భరణి యాదవ్ తో పాటు టిడిపిలో చింతా సురేష్ యాదవ్ మాజీ గంగమ్మ గుడి పాలకమండలి సభ్యుడు రాజేశ్వర రావు, సి.మునికృష్ణ, శివ, బాషా, సుకుమార్, వినోద్, ముని, ఉదయ్, ప్రేమ్, లోకేష్, మణి యాదవ్, దినకర్, అనీల్, తుల్లా, రాజా, వంశీలతో పాటు మూడు వందల మంది టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపునకు చిత్తశుద్ధితో పనిచేస్తామని చింతా భరణి యాదవ్, కొమ్ము చెంచయ్య యాదవ్ లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పులిగోరు మురళీకృష్ణా రెడ్డి, ఊక విజయ్ కుమార్, ఆర్సీ మునికృష్ణా, ఈతమాకుల హేమంత్, కంకణాల రజినీకాంత్ నాయుడు, కృష్ణ యాదవ్, కట్టా జయరామ్ యాదవ్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి

## - నెల్లూరు వైసిపి ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** విద్యార్థిని విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందిం చుకున్నప్పుడే భవిష్యత్తు ఉంటుందని ఏ రంగంలోకి వెళ్లినా దానిలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్ట పడాలని నెల్లూరు వైసిపి ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి సూచించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నెల్లూరు వైసిపి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు విజయ సాయిరెడ్డి ఫేస్ మాస్కులు ధరించి వినూత్నంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డి మాట్లా డుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇంజనీరింగ్ విద్యార్థి దశ ఎంతో కీలకమని కమ్యూనికేషన్ స్కిల్స్ అన్ని భాషల్లో నైపుణ్యం ఉన్నప్పుడే ఏ రంగంలో అయినా రాణించవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ అయిపోయిన తర్వాత ఉద్యోగ రంగంలో అయినా లేదా వ్యాపార రంగంలో అయినా మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చు కోవాలని సూచించారు. ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు చాలామంది వినియోగించు కుంటున్నారని విజ్ఞతతో ఆలోచించి మంచి నాయకుడిని ఎన్ను కోవాలని కోరారు. విజయసాయి ెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ ధనుంజయ, ఏవో రామయ్య ,హెచ్ ఓ డిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వైసిపి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

## వైసిపి నాయకుల ప్రచారం

**ప్రజాశక్తి -దొరవారిసత్రం:** దొరవారిసత్రం మండలం లోని 15 గ్రామాల్లో స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సోమవారం ప్రచారం నిర్వహించారు. వారితో పాటూ చెంగాలమ్మ దేవస్థానం బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వెదురుపట్టు గ్రామంలో ప్రచారం సాగించారు. ఎన్నో ఏళ్లుగా పక్క రోడ్డు నోచుకోని గ్రామానికి పటిష్టమైన తారు రోడ్డు నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. ఇంకా మరి ఎన్నో అభివృద్ధి పనులు చేయాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. పలు గ్రామాల్లో మాజీ టిటిడి బోర్డు మెంబర్ వేనాటి రామచంద్రారెడ్డి పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓడూరు రమణారెడ్డి, సర్పంచులు వెదురుపట్టు సర్పంచి మధుసూదన్ రెడ్డి, ఏకొల్లు సర్పంచి ఆవుల బ్లేస్సి, బాబు రెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వర్వాక శ్రీనివాస్ రెడ్డి, నెల్లూరు పల్లి సర్పంచ్ గోపిరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి మైనార్టీ విభాగం కో ఆర్డినేటర్ ఖాద్రి

## కూటమి నుండి రండి: ఖాద్రి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఉమ్మడి కూటమి పార్టీల నుండి తమ ముస్లిం సోదరులు వైసిపి వైపు రావాలని వైసిపి మైనారిటీ విభాగం రీజనల్ కోఆర్డినేటర్ షేక్ సయ్యద్ మహమ్మద్ ఖాద్రి పిలుపునిచ్చారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ముస్లింలకు సముచిత స్థానం ఇచ్చిన ఏకైక పార్టీ వైసీపీ అని, ఆ పార్టీ అధికారంలో ఉంటే ముస్లింల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఖాదర్ బాషా, మహమ్మద్, చాంద్ భాషా, సలీం పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి ప్రచారం

**ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:** సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలంలో సోమవారం వెంకటకృష్ణ పాల్యం, నాగిలేరు, కీళగరం, కసింమిట్ట, పలు గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ సోమవారం ప్రచారం నిర్వహించారు. మే13 వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సొరకాయలు, సాయి రవి, సీనియర్ నాయకులు, అన్నాదొరై, ఏలుమలై, పీజీ బాబు, విజయ్ కుమార్, ధర్మయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతతత్వ చిచ్చుకు బిజెపి కుట్ర

### మీడియాతో జస్టిస్ ఈశ్వరయ్య

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** మతతత్వాన్ని పెంచి పోషిస్తూ దేశంలో విచ్చిన్న పరిస్థితులను కల్పిస్తున్న బిజెపి కి, ఆ పార్టీని వెనకేసుకుని కూటమిగా ఏర్పడిన పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షులు జస్టిస్ వి ఈశ్వరయ్య అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలను నమ్మించి గత పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి వారిని నట్టేట ముంచి కార్పొరేటర్లకు ఊడిగం చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సామాజిక సమన్యాయ పాలన చేసిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అధ్యయన కమిటీ జాతీయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది వందాడి వెంకటేశ్వర్లు, రాయచోటి మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ శశిరేఖ, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు వెంకటేష్, నాగరాజు, సదాశివ, వెంకటేష్ యాదవ్, మాసమయ్య పాల్గొన్నారు.

# FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Venkatamaniprasad Pullivarthi, 1-41, Pulivarthivari Palli Village, Nendragunta Post, Pakala Mandal, Tirupati □ 517 112**
Name of political party : **Telugu Desam Party**
Name of Election : **General Elections - 2024 (Apla) -2024**
Name of Constituency : **166 - Chandragiri**

I, **Venkatamaniprasad Pullivarthi** S/o Late Nagaraja Naidu (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal Cases

| Sl. No | Name of the Court | Case No and Dated | Status of the Case(s) | Section(s) of the acts concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | FIR No. 453/2021 dated 13.07.2021 of Chittoor 1 Town UPS | Crime Stage | 151 CrPC – House Arrest |
| 2 | CC No 247/ 2022 on the file of IV Addl JFMC, Chittoor | FIR No. 485/2021 dated 16.08.2021 of Chittoor 1 Town UPS | Summons to Accused | 341, 283, 269,270,143 R/w 149 IPC,Sec 3 PDPPA Act – unlawful assembly, Mischief causing damages to public property |
| 3 | CC No 252/ 2022 on the file of IV Addl JFMC, Chittoor | FIR No. 544/2021 dated 20.11.2021 of Chittoor 1 Town UPS | Summons to Accused | 341, 283,269,270,143, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object |
| 4 | Not Applicable | FIR No. 334/2022 dated 24.09.2022 of Chittoor 2 Town UPS | Under Investigation | 143,341,353 R/w 149 IPC- Assault or Criminal force to deter public servant from discharge of his duty, Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object |
| 5 | Not Applicable | FIR No. 16/2023 dated 03.02.2023 of Bangarupalem UPS | Under Investigation | 353,290,188,341 R/w 34 IPC - Punishment of Public Nuisance in cases not otherwise provided for, Act done by several persons in furtherance of common intention. |
| 6 | Not Applicable | FIR No. 07/2023 dated 08.02.2023 of Narasinga rayanipet (NR Peta) | Under Investigation | 188,341,290 R/w 34 IPC - Punishment of Public Nuisance in cases not otherwise provided for, Act done by several persons in furtherance of common intention. |
| 7 | PRC No 56/ 2023 on the file of II Addl JFMC:: Chittoor | FIR No. 166/2022 date 04.08.2022 of Puthalapattu UPS | Summons to Accused | 307,427,341,143,147,148 R/w 149 IPC - Attempt to Murder |
| 8 | Not Applicable | FIR No. 324/2021 dated 08.11.2021 of Kuppam Urban | Under Investigation | 143,147,353,427 R/w 149 IPC Sec 3 PDPPA –ACT - unlawful assembly , Mischief causing damages to public property |
| 9 | Not Applicable | FIR No. 161/2021 dated 14.11.2021 of Gudipalli | Under Investigation | 143,353 R/w 149 IPC - Assault or Criminal force to deter public servant from discharge of his duty, Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object |
| 10 | Not Applicable | FIR No. 79/2023 dated 08.08.2023 of Mudiveedu | Under Investigation | 20B,147,148,153,307,115,109,323 , 324,506 R/w 149 IPC – Attempt to Murder |
| 11 | CC No 556/2021 in the file of V Addl JFMC:: Tirupati | FIR No. 11/2020 dated 21.01.2020 of Tiruchanur | Furnishing copies to Accused | 143, 341, 188 R/w 149 IPC- Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 12 | Not Applicable | FIR No. 673/2021 dated 13.12.2021 of Tiruchanur | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly |
| 13 | Not Applicable | FIR No. 674/2021 dated 13.12.2021 of Tiruchanur | Under Investigation | 143, 188, 341, 269, 270, 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly |
| 14 | Not Applicable | FIR No. 501/2022 dated 17.10.2022 | Under Investigation | 341, 188 R/w 149 Punishment of Wrongful Restraint, Disobedience to order duly promulgated by public servant |

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

**ప్రజాశక్తి - రేణిగుంట :** పట్టణంలోని పాత చెక్‌పోస్టు వద్ద సోమవారం వాటర్ ట్యాంకర్‌ను ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. రేణిగుంట అర్బన్ పోలీసుల కథనం మేరకు.. రాఘవేంద్ర (30) వేణుగోపాల పురంలో ఉంటున్నాడు. ఇతను ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పాత చెక్ పోస్ట్ వద్ద వాటర్ ట్యాంకర్ ను వేగంగా వెళ్లి ఢీకున్నాడు. దీంతో రాఘవేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. రేణిగుంట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అవినీతి నేతలను ఇంటికి పంపండి: పులివర్తి వినిల్

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** నీతి నిజాయితీపరుడైన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నానికి రానున్న శాసనసభ ఎన్నికల్లో ఓటు ద్వారా అవకాశం ఇవ్వాలని, గత పది సంవత్సరాలుగా చంద్రగిరిని పరిపాలిస్తున్న అవినీతి చెవిరెడ్డి కుటుంబాన్ని తరిమికొట్టాలని టిడిపి యువ నాయకుడు పులివర్తి వినిల్ కోరారు. మండలంలోని అనుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. పులివర్తి వినిల్ కి స్థానిక టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ బిందు మాధవి, బొడ్డు మధుసూదన్ రాయల్, బండి విజయ్ కుమార్ రెడ్డి లు గజ పూలమాలతో క్రేన్ సాయంతో స్వాగతం పలికారు. తన తండ్రికి ఒక్కసారి అవకాశం ఇప్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సి జనార్దన్ చౌదరి, కే నరసింహారెడ్డి, పి బాబు యాదవ్, పంతల వెంకటేష్ నాయుడు, సోము, టి వెంకటేష్ రెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, బొడ్డు శేఖర్, బోడి రెడ్డి పురుషోత్తం రెడ్డి, బి చెంగారెడ్డి, కే గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## అందరూ ఐక్యంగా పనిచేయాలి - మాజీ మంత్రి

**ప్రజాశక్తి-బుచ్చి నాయుడుకండ్రిగ:** సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు ఆరుగురిని నాలుగు రోజుల క్రితం బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఏకపక్ష నిర్ణయంతో తొలగించినట్లు ప్రకటించడం సరికాదని వారు పార్టీ గెలుపునకు ఐక్యంగా కలిసి పనిచేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తిరుపతి టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఆ పార్టీ రాయల సీమ జోన్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మాధవ నాయుడు, అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సత్యవేడు నియోజక వర్గంలో ఆరుగురు కార్యకర్తలు టిడిపికి అవసరమని ఈ కార్యకర్తలు వేణు గోపాలపురం ఎంపీటీసీ మనోహర్ నాయుడు, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు జి సత్య నారాయణ, మండల ఐటీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి రమేష్ మండల మహిళా అధ్యక్షు రాలు ఎస్ ఉషారాణి తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు విభాగం కార్యదర్శి కే రమణయ్య యాదవ్, సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త మునుసుబ్బయ్య, దామా మునెయ్య టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి, నాగలాపురం సీనియర్ నాయకులు విజయ్ కుమార్ సమక్షంలో పార్లమెంటు టిడిపి పార్లమెంటు కార్యాలయంలో మండల పార్టీ తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయం సరి కాదన్నారు. వారి సేవలు టిడిపికి ఎంతో అవసరమని, ఇకపై సత్యవేడు నియోజక వర్గ శాసనసభ ఎన్నికల్లో అంద రూ కలిసి ప్రచారం చేయాలని వారు సూచించారు.

## సదుంలో భారీ వర్షం

**ప్రజా శక్తి -సదుం**

:సదుంలో సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు తో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మండల హెడ్ క్వార్టర్స్ లోను, మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలిగింది.

| | | | | |
|---|---|---|---|---|
| | | of Tiruchanur | | |
| 15 | Not Applicable | FIR No. 276/2023 dated 09.09.2023 of Tiruchanur | Crime Stage | 151 CrPC – House Arrest |
| 16 | Not Applicable | FIR No. 504/2020 dated 20.09.2020 of Alipiri | Under Investigation | Sec 341, 188 R/w 149 IPC- Punishment of Wrongful Restraint, Disobedience to order duly promulgated by public servant |
| 17 | Not Applicable | FIR No. 1019/2021 dated 13.12.2021 of Alipiri | Under Investigation | 143, 188, 341, 269, 270, 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 18 | Not Applicable | FIR No. 52/2021 dated 15.02.2021 of Tirupati Rural | Under Investigation | 341, 188, 143, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 19 | CC No. 137/ 2020 on the file of JFCM: : Puttur | FIR No. 81/2019 dated 17.05.2019 of RC Puram | Tail Continuous | 188,147,148,353,R/w149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 20 | CC No 2440/ 2020 on the file of Principal JFMC:: Tirupati | FIR No. 65/2021 dated 17.02.2021 of Chandragiri | Summons to Accused | 188, 341, 353, 506 R/w149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 21 | CC No 90/ 2019 in the file of Junior FMC:: Pakala | FIR No. 50/2019 dated 14.04.2019 of Pakala | Examination | 341,506,323 R/w 34 IPC - Punishment of Wrongful Restraint, voluntarily causing threat and criminal intimidation |
| 22 | CC No 84/ 2019 in the file of Junior FMC:: Pakala | FIR No. 69/2019 dated 19.05.2019 of Pakala | Under Investigation | 341, 323, 506 IPC - Punishment of Wrongful Restraint, voluntarily causing threat and criminal intimidation |
| 23 | Not Applicable | FIR No. 373/2021 dated 08.12.2021 of Srikalahasthi 1 Town | Under Investigation | 341, 269, 270, 283, R/w 34 IPC Punishment of Wrongful Restraint, unlawful assembly |
| 24 | Not Applicable | FIR No. 339/2021 dated 07.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 25 | Not Applicable | FIR No. 340/2022 dated 07.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 26 | Not Applicable | FIR No. 341/2022 dated 07.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 27 | Not Applicable | FIR No. 342/2021 dated 08.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 28 | Not Applicable | FIR No. 343/2021 dated 08.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 29 | Not Applicable | FIR No. 349/2021 dated 11.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 30 | Not Applicable | FIR No. 350/2022 dated 11.12.2021 of Yerpedu | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |
| 31 | Not Applicable | FIR No. 431/2021 dated 12.12.2021 of Renigunta | Under Investigation | 143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.no. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- Venkatamaniprasad Pullivarthi, 166 – Chandragiri Assembly Constituency**

# 'ఇండియా' కూటమితోనే సుపరిపాలన

**సీపీఐ నాయకులు ఏ.రామానాయుడు**

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ**

'ఇండియా' కూటమితోనే సుపరిపాలన సాధ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు చెప్పారు. 'ఇండియా' కూటమి తరపున సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మురళిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు సోమవారం ఉదయం తిరుపతి నగరం కట్టకిందపల్లి, తిమ్మినాయుడు పాలెం, మంగళం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పేదల కోసం పనిచేసే మురళిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామా నాయుడు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీ నేతలను, కార్యకర్తలను అరెస్టు చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. ప్రతిపక్షం వారిని బైండోవర్ చేస్తున్నారన్నారు. అందుకే ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. ఆదివారం జరిగిన ఉద్యోగుల పోలింగ్‌లో వైసీపీ ప్రభుత్వ పరిస్థితి తేటతెల్లమవుతోందన్నారు. వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మరోపక్క బీజేపీకి అండగా ఉన్న తెలుగుదేశం పార్టీని కూడా ఓడించాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లు నిర్ణయానికి వచ్చారన్నారు. అందుకే తిరుపతిలో సీపీఐ అభ్యర్థి పి.మురళికి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మురళికి అఖండ మెజార్టీ అందించడానికి ప్రజలు చేదోడు వాదోడుగా ముందుకు వస్తున్నారని రామానాయుడు తెలిపారు. తాము



ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసేటపుడు ప్రజలు చాలా మంచిగా స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు. సీపీఐ అభ్యర్థి మురళి విజయం సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి సిద్ధయవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ఓడిపోవడం తథ్యమని, అలాగే జగన్ పార్టీ ఓడి పోవడం కూడా తథ్యమన్నారు. అధికారంలోకి రాబోయేది ఇండియా కూటమేనని రామానాయుడు చెప్పారు. ప్రజలందరూ ఇండియా కూటమికి అండగా నిలవాలని సీపీఐ తరపున అభ్యర్థిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జనార్ధన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎన్‌డి.రవి, శ్రీరాములు, నదియా, మంజుల, రామచంద్రయ్య, బండి చలపతి, కత్తి రవి, పద్మనాభ రెడ్డి, సీపీఎం రైతు సంఘం నాయకురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకూ లక్ష ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి**



**ప్రజాశక్తి- పుత్తూరు టౌన్:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని నగరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. సోమవారం నగరి నియోజవర్గం నగరి మున్సిపాలిటీలోని పుదుపేట, చింతల పట్టెడ, నగరిపేట, కాకవేడు ప్రాంతాలలో రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ బాబు, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ జనరల్ సెక్రటరీలు ఢిల్లీ, దేశయ్య, చిరంజీవి రెడ్డి, నాగేశ్వరరావు, కుమార్, దేసప్పన్, దివాకర్ ఊరప్పన్, నేతాజీ, దివాకర్ బాబు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అపూర్వ స్పందన

**కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్**



**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించగా ప్రజలలో అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు. ప్రచారంలో భాగంగా తోటపాళ్యం, కైలాసపురం, గాంధీ రోడ్డు, వన్నియర్ బ్లాక్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థకు మాటిచ్చిన విధంగా కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ చిత్తూరుకి తీసుకురావడానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో నాయకులు నరేష్, చందు రాణి, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన, సిపిఐ నుండి విజయ గౌరీ పాల్గొన్నారు.

## ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జిల్లాలో నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో సజావుగా రెండవ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సాగుతున్నదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించగా.. రెండవ రోజైన సోమవారం అత్యవసర సేవలు అందించు పోలీసులు, వైద్య, ఆరోగ్య శాఖలతో పాటు మీడియా పర్సన్‌లు, వీడియో గ్రాఫర్‌లు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓటింగ్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించుకునేందుకు వచ్చే వారికి అవసరమైన తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. త్వరగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా అవసరమైన ధవపత్రాలను పరిశీలించి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా సహకరించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు.

# రాయలచెరువు రైతులను ఆదుకుంటా : పులివర్తి నాని

## యువతకు ఉపాధి కల్పిస్తాం : దగ్గుమళ్ల ప్రసాదరావు

**ప్రజాశక్తి - రామచంద్రాపురం**

శ్రీకష్ణదేవరాయల కాలంలో నిర్మించిన జిల్లాలోని అతి పెద్ద చెరువు రాయలచెరువును ప్రాజెక్టుగా మార్చి, ముంపు రైతులను ఆదుకుంటానని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం మండలంలోని కొత్త కంద్రగ గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలచెరువు ముంపుకు గురవుతున్న రైతులకు, అలాగే రాయల చెరువు కట్ట కింద ఉన్న రైతులకు సమన్యాయం చేసి రాయల చెరువును అభివద్ధి చేస్తానని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో యర్రావారిపాలెం మండలంలో ఉన్న తలకోనను పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయడానికి కషి చేస్తానన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో మూడు దశాబ్దాల చరిత్రను తిరగరాసేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు, అందరూ కలిసికట్టుగా పది రోజులు కష్టపడి పనిచేసి చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేసేందుకు కషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఓటర్లు మే 13న జరిగే ఎన్నికలలో బ్యాలెట్ నందు సీరియల్ నెంబర్ 2 కు



ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు

ఎదురుగా ఉన్న సైకిల్ గుర్తుకి ఓటు వేసి తనను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ తానికొండ కేశవ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోని గ్రామాల అభివద్ధి జరిగిందని గుర్తు చేస్తూ, మళ్లీ నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. అనంతరం పులివర్తి నానిని దుశ్శాలువా, గజ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

**యువతను పారిశ్రామికవేత్తలను చేస్తాం**

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతానని చిత్తూరు పార్లమెంట్ లోక్‌సభ టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం కర్ణాటక తమిళనాడు సరిహద్దులకు ఆనుకుని ఉందని, ఇండస్ట్రియల్ కారిడార్ కూడా అందుబాటులో ఉండడం వల్ల నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే సహకరిస్తానని యువతకు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు, కూటమి మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి దోహదపడేలా ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పోలవరం పూర్తి చేసి హంద్రీ...నీవా, తెలుగు గంగ ద్వారా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందజేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపిస్తే ఎస్సీ,ఎస్టీ లకు సంక్షేమ పథకాలను అందజేసి అభివద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చమరపాక దివాకర్ రెడ్డి, గణపతి నాయుడు, కే నరసింహారెడ్డి, పాలపర్తి బాబు యాదవ్, బి ధనంజయలు పాల్గొన్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న పులివర్తి నాని

# కేబుల్ పోల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తాం

**ఎన్డీఏ కూటమి**
**ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

సమాచారాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కేబుల్ ఆపరేటర్ల పాత్ర కీలకం అని తెలుగుదేశం, బిజేపీ బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పోల్ ట్యాక్స్ తగ్గించేందుకు కషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశం మాజీ అధ్యక్షులు జలకం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ హోటల్ లో జరిగింది. సమాచారం, వినోదం రెండిటిని అందించే టీవీ చానల్స్ ను ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతామని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. టీవీ5, ఎబిఎన్ లపై కేబుల్ టీవీ లో ఉన్న బ్యాన్ ను ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఎత్తివేస్తామని ఆయన తెలిపారు. పోల్ ట్యాక్స్‌ను కేబుల్ ఆపరేటర్లకు రద్దు చేస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి నెరవేర్చ లేదని ఆయన విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆపరేటర్లకి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మబ్బు దేవనారాయణ రెడ్డి, సురేష్, అధ్యక్షులు ఒంగోలు వెంకటేష్, కార్యదర్శి కోలా హరి, ఆర్వీ రమణ, టిడిపి మాజీ ఎమ్మెల్యే మోహన్, నరసింహ యాదవ్, ఊక విజయ్ కుమార్, కందాటి సురేష్ రెడ్డి, పాటకం వెంకటేష్, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరణి శ్రీనివాసులును సత్కరిస్తున్న కేబుల్ ఆపరేటర్లు